# భౌతిక ఇశ్రాయేలు మరియు దేవుని రాజ్యము

## Physical Israel and God's Kingdom

**పాఠము ఉద్దేశము:** దేవుని రాజ్య ప్రజలయిన భౌతిక ఇశ్రాయేలీయులను దేవుడు ఆశించిన ఫలమును పొందుటకు ఒక ద్రాక్షాతోటగా ఎట్లు ప్రత్యేక పరచెనో చూపించుట.

**లేఖనములు** : మత్తయి 21:33-45; మార్కు 12:1-12; లూకా 20:9-18; యెషయా 5:1-7.

## ఉపమానమును చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

**స్థలము** : యెరూషలేము దేవాలయము, మత్తయి 21:23.

**సందర్భము** : యూదుల పస్కాపండుగ, మత్తయి 26:17.

**సమయము** : యేసు సిలువ వేయబడుటకు ముందువారము. మత్తయి 20:17-19.

**శ్రోతలు** : ప్రత్యేకముగా ప్రధాన యాజకులు మరియు పెద్దలు శ్రోతలై యున్నారు, మత్తయి 21:23.

**ఉద్దేశము** : ముఖ్యఉద్దేశము: యేసుక్రీస్తును చంపుట కొరకైన తమ దుష్ట ఆలోచనను యూదా నాయకులు గ్రహించునట్లు మరియు బహి రంగముగా ఒప్పుకొనునట్లు చేయుటయైయున్నది.

రెండవదిగా, దేవుని రాజ్య పరిపాలన మార్పు చేయబడునని ప్రకటించుట.

మూడవదిగా, ప్రస్తుత ప్రధాన యాజకుని, మరియు పెద్దలను బహిరంగముగా సిగ్గుపరచుట, అట్లు చేయుట వలన యేసును చంపవలెనన్న తమ పథకమును పండుగలో వారు అమలు పరతురు. "గడియవచ్చెను." యోహాను 13:1.

**యేసు వేసిన బంధము (Jesus hook)** : ఎందుచేతననగా ప్రధానయాజకుడు మరియు పెద్దలు స్వనీతి పరులైయున్నారు గనుక, వారు తన ఉపమానమునకు సరియైన సమాధానము నిత్తురని యేసునకు తెలియును మరియు వారు అట్లే సరియైన సమాధానమును ఇచ్చిరి (41వ వచనము). వారు యుక్తిపరులైయున్నారు, గనుక తాము బంధకములో చిక్కు కొంటిమని శీఘ్రముగానే గుర్తించిరి (45 మరియు 46 వచనములు).

## ఉపోద్ఘాతము

మానవాళి ఈ లోకమునందు వున్నప్పుడు దేవుని యొక్క కుమారులుగా మరియు కుమార్తెలుగా వుండుటకు మరియు ఆయన బిడ్డలుగా నిత్యత్వమునందు ఆయనను చేరుటకు సృష్టించబడియున్నారు. యెషయా 43:6,7; యెహెజ్కేలు 16:20,21; యోహాను 1:12,13; రోమా 8:28-30; గలతీ 4:4,5; ఎఫెసీ 1:3-6; హెబ్రీ 2:10,11 మరియు ప్రకటన 21:7 దయచేసి చదువుము. యేసు యొక్క స్వభావమును మనము వృద్ధి చేసికొనవలెను మరియు మన తండ్రిగా దేవునికి మహిమను చెల్లించవలెను (కొలొస్స. 1:27). మనము ఈ లోకమునందు జీవించుచున్నప్పుడే తన ప్రజల నుండి ఇటువంటి ఫలమును దేవుడు కోరుచున్నాడు (రోమా 8:18-21). దేవుడు తన లక్ష్యమును సాధించుటకొరకు మానవాళితో ఆది నుండి వివిధ పద్ధతులలో ఓర్పుతో పనిచేయుచున్నాడు (హెబ్రీ. 6:13-20; 1 తిమోతి 1:16). మనలో వున్న ఆయన ఫలము నిత్య మహిమ కొరకైన మన యొక్క ఉన్నతమైన కోరికలను కూడా తృప్తి పరచును (రోమా 2:7,10; 1 కొరింథీ. 2:7; 2 తిమోతి 2:10).

మనలను మనము వృద్ధి పరచుకొనుటకు తగిన (సరియైన) మానసికమైన, ఆత్మీయమైన వాతావరణమును సమకూర్చుట కొరకు దేవుడు ప్రతి తరమునందును తనకు విశ్వాసులైన ప్రజల కొరకు వివిధములైన వేరుచేయు ప్రణాళికలను విని యోగించెను. అపొస్తలుడైన పౌలు క్రైస్తవ యుగమునందు నివసించుచున్న వారిని ఈ విధముగా హెచ్చరించుచున్నాడు, "నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనైయుందును. వారు నా ప్రజలైయుందురు - కావున మీరు వారి మధ్య నుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి, అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు - మరియు నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినై యుందును, మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు..." (2 కొరింథీ. 6:16,17). ఈ పాఠమునందున్న మన లక్ష్య మును సాధించుటకు, "దుర్మార్గులయిన కాపరులు లేదా గుత్త దారులు" అని అందరికి తెలిసిన ఉపమానమునందలి మొదటి భాగమును మనము చదువుదము.

> *మరియొక ఉపమానము వినుడి. ఇంటి యజమానుడొకడుండెను. అతడు ద్రాక్షతోట నాటించి, దాని చుట్టు కంచె వేయించి, అందులో ద్రాక్షలతొట్టి తొలిపించి, గోపురము కట్టించి, కాపులకు దానిగుత్తకిచ్చి, దేశాంతరము పోయెను. పండ్లకాలము సమీపించి నప్పుడు పండ్లలో తన భాగము తీసికొని వచ్చుటకు ఆ కాపులయొద్దకు తన దాసుల నంపగా, ఆ కాపులు అతని దాసులను పట్టుకొని, యొకని కొట్టిరి, యొకని చంపిరి, మరియొకని మీద రాళ్లురువ్విరి. మరల అతడు మునుపటికంటె ఎక్కువమంది ఇతరదాసులను పంపగా వారు వీరిని ఆ ప్రకారమే చేసిరి. మత్తయి 21:33-36.*

## పాఠము

యేసు చెప్పిన ఉపమానమునందు దేవుడు స్థల యజమానుడుగా పోల్చబడెను. ద్రాక్షతోట ఇశ్రాయేలునందు మానవ ప్రమేయమైన దేవుని రాజ్యమై యున్నది. కాపు కాయువారు లేదా గుత్తదారులు మానవ ప్రమేయమైన దేవుని రాజ్యము మీద దుష్టులైన యూదా కాపరులైయున్నారు.

మానవ ప్రమేయమైన దేవుని రాజ్యము అనగా మానవుల మధ్య దేవుడు పాలించుచున్న దేవుని నిత్య ఆత్మీయ రాజ్యమును పరిధి అని అర్థము. అది మానవుల మధ్య కొంత స్థాయి మట్టుకు దేవుని యొక్క చిత్తము జరుగుచున్న పరిధియైయున్నది. పండిన పంట పొలము యొక్క ఫలము కొరకు వచ్చిన యజమానుని యొక్క దాసులు దేవుని యొక్క విశ్వాసులైన నాయకులకు మరియు ప్రవక్తలకు గురుతుగానున్నారు. యెషయా గ్రంథకర్త ప్రకారము భూమిపైనున్న దేవుని రాజ్యపౌరుల నుండి ప్రభువు వెదకిన ఫలము నీతి, న్యాయములు.

యేసు తన మరణమునకు ముందువారమునందున్న దినములలో ఈ ఉపమానమును బోధించెను. ఇది పాత నిబంధనయందున్న దేవుని రాజ్యము యొక్క యూదా నాయకుల గృహ నిర్వాహకత్వమును తీసివేయుటయైయున్నదని స్పష్టముగా తెలియుచున్నది. ఉపమానమునందలి మిగతా భాగము ఇశ్రాయేలు నాయకత్వమును అంతిమముగా తీసివేయుటయై యున్నది, ఎందుచేతననగా, వారు యేసును మెస్సీయగా తిరస్కరించిరి గనుక ఈ పుస్తకమునందలి తరువాతి పాఠములలో మనము ఈ అంశమును చర్చించుదము. ఇంత క్రితము చెప్పబడిన భావములను మనసు నందుంచుకొని దయచేసి యెషయా 5:1-7 చదువుము.

యెషయా చెప్పిన ఉపమానము మానవ ప్రమేయమైన దేవుని రాజ్యముగా భౌతిక ఇశ్రాయేలును వర్ణించడమైయున్నది. దుర్మార్గులైన కాపు కాయువారిని గూర్చి యేసు చెప్పిన ఉపమానము యెషయా ఉపమానమునందు చెప్పబడిన వివరణకు అంతమై యున్నది. దేవుడు ఇశ్రాయేలు నుండి తన రాజ్యమును తీసివేసెను, ఎందుచేతననగా, వారు ఎన్నడును "తప్పును దిద్దుకొనలేదు." దేవుడు తన రాజ్యమును "దాని ఫలమిచ్చు జనులకు" ఇచ్చెను. (మత్తయి 21:43).

నేడు మనము భూమిపై దేవుని కుమారత్వపు పథకమునందలి చివరి దినములలో ఉన్నాము (ఎఫెసీ. 1:10). ఈ యుగమునందు క్రీస్తు సంఘము మానవ ప్రమేయమైన దేవుని రాజ్యమైయున్నది (ఎఫెసీ. 1:22,23; కొలొస్స. 1:13-18). మనము నూతనముగా జన్మించుటచే లోకము నుండి మనము ప్రత్యేకించబడితిమి (వేరు చేయబడితిమి) (1 పేతురు 1:22,23). మనము "క్రీస్తునందు" ఉన్నాము, గనుక, ఆత్మ సంబంధమైన ఇశ్రాయేలీయులము (ఎఫెసీ. 2:6; గలతీ. 4:31; 6:16). క్రీస్తునందు దేవుని సంఘము క్రీస్తు యొక్కయు దేవుని యొక్కయు రాజ్యమైయున్నది (1 థెస్స. 2:14; ఎఫెసీ. 5:5). దేవుని రాజ్యము యొక్క ఆశీర్వాదములను పొందుచున్నందున, నేడు క్రైస్తవులు ఫలమును ఫలించవలసిన గొప్ప బాధ్యతను కలిగియున్నారు. తదుపరి మన పాఠము నందు మనము "దేవుని కొరకు ఫలమును ఫలించు" వారిగా ఎందుకు వుండవలెనో చూచుదము.

అంత్యదినములు ప్రారంభమగుటకు ముందు భౌతిక ఇశ్రాయేలు దేవుని సంకల్పమునందు ముఖ్యమైన పాత్రను పోషించిరి. ఇశ్రాయేలీయులు మానవరాజును కోరు వరకు దేవుడు వారిని రాజుగా పరిపాలించెను (1 సమూ. 8:7; 1 దిన.28:5). ఇశ్రాయేలీయులు తమ ఫలమును ఫలించునట్లు దైవత్వములేని విగ్రహారాధికుల నుండి దేవుడు వారిని ఎట్లు ప్రత్యేకపరచెనో యెషయా చెప్పిన ఉపమానమునందు వివరించెను..

*నా ప్రియుని గూర్చి పాడెదను వినుడి అతని ద్రాక్షా తోటను బట్టి నాకిష్టుడైన వానిగూర్చి పాడెదను వినుడి. సత్తువ భూమి గల కొండమీద నాప్రియునికొక ద్రాక్షాతోట యుండెను. ఆయన దానిని బాగుగా త్రవ్వి రాళ్లను ఏరి అందులో శ్రేష్ఠమైన ద్రాక్షతీగెలను నాటించెను. ద్రాక్షపండ్లు ఫలించవలెనని యెదురు చూచుచుండెను. గాని అది కారు ద్రాక్షలు కాచెను. యెషయా 5:1,2*

ఇట్లు ప్రత్యేకపరచుకొనుట దేవుడు అబ్రహామునకు "... నీవు లేచి నీ దేశము నుండియు నీ బంధువుల యొద్ద నుండియు నీ తండ్రి యింటి నుండియు బయలు దేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము" ఆది. 12:1 అని చెప్పినప్పుడే ప్రారంభ మయ్యెను. అబ్రాహాము జీవముగల అద్వితీయ దేవునియందు విశ్వాసముంచెను. అతని తండ్రియైన తెరహు ఇతర దేవుళ్ళను సేవించెను. (యెహోషువ 24:2). అందును బట్టి ప్రత్యేకపరచుకొనుట అబ్రాహాము యొక్క క్షేమాభివృద్ధి కొరకు ఆయన బిడ్డల యొక్క ఆత్మీయాభివృద్ధి కొరకు మరియు దేవుని రాజ్యము కొరకు అవశ్యమైయున్నది.

మానవ చరిత్రలో ఇట్లు అవిశ్వాసుల నుండి విశ్వాసులను ప్రత్యేకపరచు కొనుటకు దేవుడు తీసుకొనిన మొట్టమొదటి చర్య ఇదే కాదు. నోవహు అతని కుటుంబము మొత్తము ఎనిమిది మంది విశ్వాసులుగానుండిరి. గొప్ప జల ప్రళయము ప్రత్యేకపరచు సాధనమై యున్నది (ఆది. 6:1-7). ఈ చర్యను దేవుని వైపు నుండి వచ్చిన ఒక కఠినమైన చర్యగా కొందరు చూతురు, అయితే, ఈ లోకమునందు దేవుని యొక్క మొత్తము కుమారత్వ కార్యక్రమములో ఇది ఆవశ్యమై యున్నదని క్రైస్తవులు అర్థము చేసికొనవలెను. ప్రతి వ్యక్తి దేవుని కుమారుడుగా నుండుటకు సృష్టించబడెను. కొందరు వ్యక్తులు తమ కొరకైన దేవుని సంకల్పమును అంగీకరించక పోవుట దేవుడు చూచినప్పుడు, ఆయన బిడ్డలను రక్షించుటకు సహాయము చేయునట్లు ఆయన యొక్క ఉగ్రతకు వారు గురియగుదురు (రోమా 9:21-24). దేవుడు భూమిని జల ప్రళయమునకు గురిచేసి, మరణముచే అవిశ్వా సులను తొలగించిన సమయము నందు వారు చెడ్డ హృదయమును కలిగియున్నారని ఆయనకు తెలియును. ఇది దేవునికి దుఃఖము కలిగించినప్పటికి, "తనకు బిడ్డలను రూపొందించుటకొరకైన ఆయన పథకములో" ఆయన వారిని మార్పు నొందుటకు బలవంతపెట్టలేకపోయెను. తండ్రి/బిడ్డల సంబంధము బలవంతముతో యేర్పడదు. అప్పటి వరకు విశ్వాసులైన వారిని రక్షించుటకు మాత్రమే ఆయన ఆలోచించవలసి వచ్చెను. ఆ సమయమునందు జల ప్రళయముచే ప్రత్యేకపరచుట దేవుని యొక్క జ్ఞానమైయున్నది. పాత

నిబంధన యందు ఆయన తీసుకొనిన తీవ్రమైన చర్యలను గూర్చి మనము చదువునప్పుడు దేవుని యొక్క కార్యక్రమము నిత్యత్వము కొరకైనదని మనము జ్ఞప్తినుంచుకొనవలెను.

యెషయా చెప్పిన ఉపమానము ప్రకారము, ఇశ్రాయేలు దేవుని యొక్క ద్రాక్షా తోటయైయున్నది. ఆయన తోట కొరకై ఒక భౌతిక స్థలమును సిద్ధపరచుట కొరకు, కనానునందలి సమస్త ప్రజలను తొలగించుట లేదా నశింపజేయుట దేవుని యొక్క ప్రణాళికైయున్నది (నిర్గమ. 33:2). నేడు ఈ ప్రదేశమే ఇశ్రాయేలుగా తెలియబడు చున్నది. అయినప్పటికీ, దేవుడు అబ్రాహామును కల్దీయుల సమాజమను భయంకరమైన వాతావరణము నుండి వెలుపలికి తీసుకొనివచ్చు సమయము నాటికి అమ్మోనీయుల యొక్క అతిక్రమములు ఇంకను సంపూర్ణము కాలేదు అందుచేత, దేవుడు ఇశ్రాయేలు ప్రజలను నాల్గవ తరము వరకు ఐగుప్తు దేశమునందు వృద్ధిపరచెను. దయచేసి ఆది. 15:13-16 చదువుము. మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తు దేశము నుండి బయటకు తీసుకొనివచ్చెను. యెహోషువ దేవుని యొక్క సహాయముతో వారిని కనానుకు నడిపించెను (నిర్గమ. 4:12,22; యెహోషువ 24:12). అందుచేత కీర్తనల గ్రంథములో ఈలాగు వ్రాయబడెను, “నీవు ఐగుప్తులో నుండి యొక ద్రాక్షావల్లిని తెచ్చితివి, అన్య జనులను వెళ్లగొట్టి దాని నాటితివి.” కీర్తన 80:8.

దేవుడు తన ద్రాక్షాతోటలో కంచెగా ఉపయోగించుటకు ఉద్దేశించిన పద్ధతిని ఇశ్రాయేలీయులకు మోషేచే ద్వితీయోప. 7:1-11నందు వివరించబడెను. కనాను దేశ నివాసులందరిని పూర్తిగా నిర్మూలము చేయవలెననునది దేవుని యొక్క ఆజ్ఞయై యున్నదనునది దాని యొక్క సారాంశమైయున్నది. ఇశ్రాయేలీయులు కనానీ యులతో నిబంధనలు చేసుకొనకూడదు లేదా ఒకరినొకరు వివాహము చేసుకొన కూడదు. అందుకు కారణము యేమిచెప్పబడెననగా, “నన్ను అనుసరింప కుండ... నీ కుమారు లను వారు మళ్లించుదురు” (ద్వితీయోప. 7:4).

ఇశ్రాయేలీయులు సంపూర్ణముగా దేవుని యొక్క ఆజ్ఞలను పాటించలేదు తత్ఫలి తముగా, ఇశ్రాయేలీయులను పరీక్షించుటకొర్కై వారు హతము చెయ్యని ప్రజలను లేదా బయటకు వెళ్లగొట్టని ప్రజలను దేవుడు వాడుకొనెను (న్యాయాధిపతులు 3:1-4). న్యాయాధిపతుల గ్రంథమునందు ఈ శ్రమలను గూర్చి మనము నేర్చుకొందుము. ఆ కాలమునందు దేవుడు ఇశ్రాయేలైన ఆయన రాజ్యమును పరలోకము నుండి పాలించెను. ప్రజలు పాపము చేసినప్పుడు, దేవుడు అన్య దేశముల ప్రజలు ఇశ్రా యేలీయులను చెరగొనిపోవునట్లు చేసెను. వారు మారుమనస్సు నొందినప్పుడు, తమను అణగద్రొక్కుచున్న వారినుండి విడిపించుటకు దేవుడు న్యాయాధిపతులను నియమించెను.

ఇశ్రాయేలీయులు అన్యదేశముల వలె ఒక రాజు కొర్కై అడిగిరి, దేవుడు వారికి సౌలును ఇచ్చెను (1 సమూయేలు 8:1-9). సౌలు దేవునికి అవిధేయత చూపెను మరియు దేవునిచే దావీదు ఆయన రాజ్యంపై పరిపాలన చేయుటకు ఎంపిక చేయ బడెను. ఆయనకు ఒక వాగ్దానము చేయబడెను, ఆ వాగ్దానము మన ప్రస్తుత రాజైన యేసుక్రీస్తును మనకు అనుగ్రహించెను. దయచేసి 2 సమూయేలు 7:12-17 చదువుము. దేవుని రాజ్యముపై పరిపాలన చేయుటకు దావీదు వంశములో సొలొమోను మొదటి వాడైయున్నాడు మరియు యేసుక్రీస్తు చివరివాడై యుండును మరియు యున్నాడు.

సొలొమోను పరిపాలన చేసిన తరువాత, ఇశ్రాయేలు దేశము విభాగింపబడెను. యూదా, బెన్యామీను గోత్రములు యూదా రాజ్యము అని తెలియుచున్నది. వీరు సొలొమోను కుమారుడైన రెహబామును వెంబడించిరి. మిగిలిన పది గోత్రాలు యెరొబామును వెంబడించిరి, అతడు వెనువెంటనే వారు ఆరాధించుట కొరకు విగ్ర హములను నిర్మించెను. అందునుబట్టి వారు యెరూషలేమునకు తిరిగిరాలేదు. దయ చేసి 1 రాజులు 12:16-33 చదువుము.

యెషయా చెప్పిన ప్రవచనము చారిత్రకముగా క్రీస్తు పూర్వము ఎనిమిదవ శతాబ్దమునకు చెందినది. ఈ ఉపమానము ఏవిధముగా దేవుడు ఇశ్రాయేలును సంరక్షించి, పోషించెనో తెలియజేయుటకు ఉపయోగించబడెను. అయితే, జరుగ వలసిన విధముగా సంఘటనలు జరుగలేదు.

> *కావున యెరూషలేము నివాసులారా, యూదావారలారా, నా ద్రాక్షతోట విషయము నాకు న్యాయము తీర్చవలెనని మిమ్ము వేడుకొనుచున్నాను. నేను నా ద్రాక్షాతోటకు చేసిన దానికంటె మరేమి దానికి చేయగలను? అది ద్రాక్షాపండ్లు కాయునని నేను కనిపెట్టినపుడు అది కారుద్రాక్షలు కాయుటకు కారణమేమి? ఆలోచించండి, నేను నా ద్రాక్షాతోటకు చేయబోవుకార్యమును మీకు తెలియజెప్పెదను నేను అది మేసివేయబడునట్లు దాని కంచెను కొట్టివేసెదను. అది త్రొక్కబడునట్లు దాని గోడను పడగొట్టి దాని పాడుచేసెదను.* యెషయా 5:3-5.

దేవుడు తన ద్రాక్షాతోట చుట్టువున్న తన గోడను ఖచ్చితముగా తీసివేసెను. ఇశ్రాయేలీయులు అని తెలియుచున్న పది గోత్రాలు ఇక ఎంత మాత్రమును దేవుని సంరక్షణను పొందలేదు. చరిత్ర కాల గమనంలో ఇశ్రాయేలీయులు తమ ఉత్తరాది పొరుగువారైన అష్షూరీయులచే చెరగొనిపోబడిరి. 2 రాజులు 17:6 చదువుము. ఈ కారణముచే కేవలము రెండు గోత్రములు దేవుని తోటగా మిగిలిరి, అవి యూదా మరియు బెన్యామీనులో మిగిలిన భాగము. యూదా “దేవుని యొక్క సంతోషకరమైన మొక్క”గా ఈ ఉపమానము వివరించుచున్నది. అయితే, దేవుడు చివరగా తన కంచెను దాని చుట్టు తొలగించెను మరియు యెషయా ఉపమానము

వాస్తవమాయెను. దేవుడు తన రాజ్యమైన ప్రజలను చెరగొని పోవుటకు బబులోను సామ్రాజ్యమును వాడుకొనెను, అది క్రీ॥పూ॥ 605లో ప్రారంభమయి క్రీ॥పూ॥ 586లో చివరిగా యూదా ఓడిపోవుటచే ముగిసెను.

*యెహోవా మందిరమును రాజనగరును యెరూషలేమునందున్న యిండ్లన్నిటిని గొప్పవారి యిండ్లన్నిటిని అగ్నిచేత కాల్పించెను. 2 రాజులు 25:9.*

డెబ్బది సంవత్సరముల తరువాత యూదాను చెరగొనిన బబులోను పారసీక రాజైన కోరెషు ఆధీనంలోనికి వెళ్లిపోయెను (ఎజ్రా 1:1,2). దేవుడు తన ద్రాక్షాతోటను యెరూషలేమునందు పునఃస్థాపించెను, కాని అది ఎన్నడు దేవుడు ఆశించిన ఫలమును ఫలించలేదు.

*ఇశ్రాయేలు వంశము సైన్యములకధిపతియగు యెహోవా ద్రాక్షాతోట యూదా మనుష్యులు ఆయనకిష్టమైన వనము ఆయన న్యాయము కావలెనని చూడగా బలాత్కారము కనబడెను, నీతి కావలెనని చూడగా రోదనము వినబడెను. యెషయా 5:7*

భౌతిక ఇశ్రాయేలుతో దేవుడు తన రాజ్యమును కొనసాగించుటకు ఉపయోగించిన కొన్ని నియమములను యేసు చెప్పిన ఉపమానములు వెల్లడిపరచును. మొదటిగా, భూమిపై మానవాళి మధ్యన దేవుడు తన రాజ్యమును కొనసాగించుచుండెనని మనము అర్థము చేసుకొనగలము. రెండవదిగా, పరలోకమునందు దేవుని పట్టణములో ఆయన కొనసాగించుచున్న అదే నాణ్యమైన జీవితమును రాజ్య పౌరులు అలవరచు కొనవలెనని ఆయన ఉద్దేశించుచుండెను. మూడవదిగా, మానవ ప్రమేయమైన దేవుని రాజ్యము నందు మానవులను గృహనిర్వా హకులుగా ఆయన వాడుకొను చున్నాడు. ఈ ప్రజలు తాము చేసిన నాణ్యమైన పనికి జవాబు చెప్పుకొందురు. నాల్గవదిగా, దేవుని హస్తము ఎన్నడు కురుచకాలేదు. ఆయన ఈ సృష్టిని అంత మొందించుటలేదు, దానిని కొన సాగించునట్లు చేయుచున్నాడు. ఎటువంటి సంశయము లేకుండా మనము పైన పేర్కొన్న నియమములకు మరికొన్ని నియ మములు (సూత్రములు) చేర్చగలము. ఏమైనప్పటికీ మన పాఠ్యాంశమునందలి ఉపమానమునందు ఈ నియమములు యేసుచే మనకు మరింత సుస్పష్టముగా తెలియజేయబడెను. ఇప్పటికి దేవుడు తన రాజ్యమును భూమిపై కొనసాగించు చుండెను మరియు ఇంకను ఈ నియమములు వర్తించును.

యేసు చెప్పిన ఉపమానము యొక్క ముఖ్యమైన ఉద్దేశమును దాని యొక్క చారిత్రక నేపథ్యమునందు అర్థము చేసుకొనవలెను. ఈ ఉపమానము యొక్క ఉద్దేశము ప్రధాన యాజకుని మరియు పెద్దలను భూమిపైగల దేవుని రాజ్యముపైనున్న తమ విఫలమైన గృహ నిర్వాహకత్వమును వారి సొంత సాక్ష్యముచే బహిరంగముగా దోషులుగా తీర్పు తీర్చుటైయున్నది. అది జరిగెను, "చారిత్రక విశ్లేషణ" భాగమునందు పేర్కొన్నట్లుగా ఇంకను అనేక ఇతర ఉద్దేశములు నెరవేరెను.

యేసు రాజు అయిన తరువాత యేసు చెప్పిన ఉపమానముల యొక్క సున్నిత మైన సంగతులను గూర్చి స్తెఫను మాట్లాడెను. స్తెఫను నేరుగా యూదా నాయకత్వముతోనే మాట్లాడుచుండెను, బహుశా యేసు "బంధకము" (hook) వేసిన వారు వీరై యుండవచ్చును. వారు యేసును చంపినట్లే స్తెఫనును చంపిరి. ఫలితముగా, ఉపమానము యొక్క వృత్తాంతము యజమానుని కుమారుని యొక్క మరణముతో అంతము కాలేదని మనము చూడగలము, ఎందుచేతననగా, భౌతిక ఇశ్రాయేలునందు యూదా నాయకులు ఇంకను అధికారమునందు కొనసాగుచుండిరి.

*ముష్కరులారా, హృదయములను చెవులను దేవుని వాక్యమునకు లోపరచనొల్లని వారలారా, మీ పితరులవలె మీరును ఎల్లప్పుడు పరిశుద్ధాత్మను ఎదిరించుచున్నారు. మీ పితరులు ప్రవక్తలలో ఎవరిని హింసింపక యుండిరి? ఆ నీతిమంతుని రాకను గూర్చి ముందు తెలిపిన వారిని చంపిరి. ఆయనను మీరు ఇప్పుడు అప్పగించి హత్య చేసిన వారైతిరి. దేవదూతల ద్వారా నియమింపబడిన ధర్మశాస్త్రమును మీరు పొందితిరి గాని దానిని గైకొనలేదనిచెప్పెను. అపొ. కార్య. 7:51-53*

ఇశ్రాయేలు దేశమును అన్య దేవుళ్ళను ఆరాధించు వారినుండి ప్రత్యేక పరచు కొనుటచే, దేవుడు తన ద్రాక్షాతోటచుట్టు కంచెను నిర్మించెను. ఆయన అనేక ఆశీర్వాదములను వారు పొందునట్లు చేసెను. దేవుడు మోషేచే వారికి యేర్ప రచిన హద్దులలో వారు నిలచియుండలేదు. అందుచేత, ఇశ్రాయేలీయులు దేవుని కొరకు ఫలమును ఫలించుటలో విఫలముచెందిరి. దేవుడు అడ్డుగోడను మరియు దీవెనలను కూడా తీసివేసెను.

నేడు మనందరికి వ్యక్తిగతమైన పాఠము యేమైయున్నదనగా, మన జీవితములో దేవుని కొరకు మనము ఫలము ఫలించనప్పుడు, ఆయన యొక్క ఆశీర్వాదములు తీసివేయబడును. దేవుని యొక్క కుమారులుగా వృద్ధిపొందు కార్యక్రమములో మనకు ఆశీర్వాదములు అవశ్యము. సార్దీస్‌నందున్న సంఘమునకు చేసిన హెచ్చరిక ఒక దృష్టాంతమైయున్నది. ప్రకటన 3:1-6 చూడుము.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. మన పాఠ్యాంశము యొక్క ఉపమానములయందలి ప్రతి ఒక్కపాత్ర దేనికి సాదృశ్యముగా నున్నవి?
2. యేసు యెప్పుడు ఈ ఉపమానమును చెప్పెను?
3. మానవుల కొరకైన దేవుని యొక్క ఉద్దేశమును సాధించుట కొరకు, ప్రతి తరము నందు యేది ఆవశ్యకమైయున్నదని దేవుడు కనుగొనెను?
4. సౌలునకు ముందు ఇశ్రాయేలుపై రాజు ఎవరు?

5. ఇశ్రాయేలీయుల కొరకై దేవుడు ఎప్పటి నుండి ప్రత్యేకపరచుకొను పనిని ప్రారంభించెను?
6. అబ్రాహామునకు ముందు దేవుడు ప్రత్యేకపరచుకొనిన మరొక గొప్ప సంఘటనను పేర్కొనుము?
7. ఇశ్రాయేలు అని తెలియుటకు ముందు ఇశ్రాయేలు భూభాగముయేమై యున్నదని తెలియుచున్నది.?
8. దేవుడు అమ్మోనీయ ప్రజలను అంతకు పూర్వమే ఎందుకు నిర్మూలము చేయ లేదో ఒక్క కారణమును తెలుపుము?
9. ఎట్లు కీర్తన 80:8 నందు చెప్పబడిన మాట సత్యమైయున్నదో పేర్కొనుము?
10. దేవుడు తన ద్రాక్షాతోటయైన ఇశ్రాయేలు చుట్టూ సామెత రూపకమైన కంచెను యేర్పరచుటకు ఆయన ఎటువంటి పద్ధతిని ఉపయో గించెను?
11. రాజైన దావీదునకు చేసిన వాగ్దానములను అనుసరించి దేవుని రాజ్యముపై ఎవరు చివరి రాజైయున్నారు?
12. ఇశ్రాయేలు తన కొరకు ఫలమును ఫలించనప్పుడు దేవుడు యేమి చేసెను?
13. యేసుచెప్పిన ఉపమానముల నుండి మనము నేర్చుకొనగలుగు కొన్ని నియ మములనులను పేర్కొనుము?
14. ఈ ఉపమానము చెప్పుటలో యేసు యొక్క ముఖ్యమైన ఉద్దేశము యేమై యున్నది?
15. మనకు వ్యక్తిగతమైన బోధ యేమైయున్నది?